The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paperfor
H. E. H The Nizam'sDominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA HYDERABAD Dn.

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర ఫాల్గుణ శు॥ ౮ బుధవారము 25-2-31 | సంచిక ౬౫

మహాత్ముని ఉపన్యాసము

సంధి సిద్ధింప జేయువాడు సర్వేశ్వరుడే

భగవంతుడే స్వయముగ నీయుద్యమమును నడుపుచున్నాడు, ఇది పవిత్రమగు ధర్మయుద్ధ మగుటచే మనమెంతటి గొప్ప త్యాగమును జేసినను అది అత్యల్పమే యగును.

మనము పూర్ణస్వరాజ్యమును బడయగోరుచున్నాము కాన మనమింకను నెన్ని మహాత్యాగము లొనరింపవలెనో యెవరు చెప్పగలరు?

దౌర్జన్యము ఆత్మవినాశకరము శాంతియుతముగ పికెటింగు చేయుట అసంభవమని మీకు తోచినచో వెంటనే పికెటింగును పూర్తిగ నిలిపివేయుడు.

భగవంతుడొకడు తప్ప మరెవ్వరునుగూడ మనకు పూర్ణ స్వరాజ్యము నొసగజాలరు.

ఫిబ్రవరి ౨౧ వ తేది మధ్యాహ్నము ఢిల్లీ నగరము నందలి రాణీతోటలో బహిరంగసభ జరిగినది. అందు మహాత్ముడు మహోపన్యాస మొసగెను. దాదాపు లక్ష జనులు వచ్చియుండిరి. కాంగ్రెసు నాయకులును భారత శాసనసభల సభ్యులును కూడ వచ్చియుండిరి. మొదట డాక్టరు అన్సారీగారు ఉపన్యసించుచు భారతదేశ చరిత్రలో మిక్కిలి విఖ్యాతిగాంచిన [illegible] ముందు ప్రాముఖ్యత గలుగునట్టి మహాఖ్యాతి గలుగు సమయమునందీ బహిరంగసభ జరుగుచున్నదనియు సత్యాగ్రహము కొనసాగించుటలో ఢిల్లీ నగరము అగ్రస్థానమునందే యుండగలిగి నందులకు తాము మెప్పొందుచున్నామనియు, స్త్రీలు ప్రశంసనీయముగ పని చేసిరనియు, వాక్రుచ్చిరి. తరువాత గాంధీ మహాత్ముడు ౪౫ నిమిషముల సేపు ఈ క్రింది విధముగ ప్రసంగించెను:—

సంతాపము

ఇట్టి ముఖ్యమగు ఢిల్లీ మహాసభలో నుపన్యసించునపుడు నా మనసు మౌలానా మహమ్మదలీగారి ఆకస్మిక మరణమువలన చాల పరితపించుట సహజము. నేను దక్షిణాఫ్రికానుండి మరల భారతదేశమునకు వచ్చినప్పటినుండియు ఢిల్లీ నగరమును గూర్చి యెప్పుడు స్మరించినను మౌలానా మహమ్మదలీ, స్వామి శ్రద్ధానంద, హకీం అజ్మలుఖాను గార్లను కూడ స్మరింపకుండ ఢిల్లీని స్మరింపగలిగి యుండలేదు. ఇప్పుడు నాయకులు భౌతిక శరీరముల పరిత్యజించినను వారు చిదాత్మకశరీరులయి ఇచట నున్నారనియే నేను నమ్మెదను. ఇట్టి ముఖ్య సమయమున పండిత మోతీలాలు నెహ్రూగారుగూడ మనల విడనాడుట మిక్కిలి సంతాపకరము. మోతీలాలుగారి వియోగ దుఃఖాశ్రువులింకను పూర్తిగా నింకిపోలేదు.

సంధి సంభాషణలు

రాజప్రతినిధికిని నాకును జరిగిన సంభాషణలనుగూర్చి వినుటకు నేడు మీరు మిక్కిలి ఆతురతతో నున్నారని నేనెరుగుదును. కాని ఆవిషయములను వెల్లడింప కుండుటకు నేను బాస చేసియుంటిని. మరియును వాటిని వెల్లడించుటవలన నిపుడు కలుగగల లాభము కూడ నేమియు లేదు. కావున నేనా విషయముల నే సభలో వెల్లడింపజాలను. నాకును ఇర్విను ప్రభువునకును జరిగిన సంభాషణలు అధికముగ సుహృద్భావముతోను మిక్కిలి శాంతముగాను అతి పూర్వకముగను గూడ జరిగినవని మాత్రము నేను చెప్పగలను. వీటి ఫలితమేమగునో నేనిపుడు తెలుపజాలను. అది భగవదనుగ్రహముపై నాధారపడియుండును. చివరకు భగవత్సంకల్పానుసారమే అన్ని కార్యములును జరుగుచుండును.

దేశీయుల త్యాగము

భారతమాత అపేక్షించెడురీతిని మీవిధిని మీరు నెరవేర్చుచుండుటయే మీకు ముఖ్యకర్తవ్యమై యున్నది. డాక్టరు అన్సారీగారు ఢిల్లీ నగర వాస్తవ్యులగుటచే ఢిల్లీ ప్రజలు చేసిన సేవను చాల ప్రశంసించిరి. కాని ఢిల్లీలో మాత్రమే గాక భారత దేశమందంతటను కూడ దేశీయులు అత్యధికముగ త్యాగము నొనరించిరని నే నెరుగుదును. ఈ విషయమున ఢిల్లీ నగరము ఇతరనగరములకంటె వెనుకబడిపోలేదనికూడ నేను తెలుపగలను. అందులకు నేను మిమ్ముల నభినందించుచున్నాను. ఇక్కడ పట్టణమునందునను [illegible] ప్రశంసనీయముగా పనిచేసిరి. [illegible] స్త్రీలును బిడ్డలును చేసినసేవకే ప్రాముఖ్యమిచ్చుచున్నాను. [illegible] దేశీయులందరును [illegible] దేశసేవతో ప్రాణముకోల్పోవుటవలన [illegible] విశ్వాసము మరింత దృఢమైనది.

బిడ్డల ఉత్సాహము

ఈ రీతిగా దేశసేవ నొనర్చుటకై [illegible] దేశమునందలి బిడ్డలెన్నటను బయలుదేరినట్లు [illegible] వారట్టి అద్భుత రీతిని దేశసేవ కార్యములు చేయుచుండుటలో [illegible] హింపజాలకున్నాను. దీనినిగూర్చి నేను చాలమంది మిత్రులను గూడ విచారించితిని గాని వారెవ్వరును నాకేమియు తెలుపజాలకపోయిరి. భగవంతుడు తప్ప మరెవ్వరును [illegible] సంశయమును లేదు.

ఇది పరమ పవిత్రమగు ధర్మయుద్ధమగుటచే [illegible] మన మెంతటి గొప్ప త్యాగమును చేసినను అది అత్యల్పమే యగును. కాని మీరొనరించిన త్యాగముల [illegible]. మనము పూర్ణ స్వరాజ్యమును బడయగోరుచున్నాము. దానిని బడయగలుగుటకు మనమింకను ఎన్ని మహా త్యాగముల నొనరింపవలెనో యెవరు చెప్పగలరు.

సంధి ప్రయత్నము

సంధిని కలుగజేయుటకు నేను మనస్ఫూర్తిగా అవిరళ ప్రయత్నమునంతయుగూడ చేయుచునే యున్నాను. సంధి కుదిరినచో దేశీయులు మరల కష్టనష్టములను పాలుగావలసిన అవసరము కలుగదు గాని అందుకొరకే నేను మనఃపూర్వకముగా ప్రయత్నించుచున్నాను. గాని దానిని సిద్ధింపజేయువాడు సర్వేశ్వరుడే. [illegible] సహాయము [illegible]. అప్పుడు ప్రజలు మరింత అధికముగ త్యాగము సలుపుటకు సంసిద్ధులు కావలసియుండును.

అహింసాదీక్ష—సత్యనిరతి

స్వాతంత్ర్యముకొరకు అన్ని దేశములవారును అధికముగ త్యాగము నొనరించియే యున్నారు. ఇతరదేశములవారు ఒనరించిన త్యాగములతో పోల్చిచూచిన మేమొనరించిన త్యాగ

ము మిక్కిలి తక్కువయే యగును కాని వారు పడినన్ని కష్టములను [illegible] సవరించుకొనకపోరు, మనము పూర్ణ స్వరాజ్యము [illegible]యుటకు దీక్షబూని మీగాని దానిని బడయుటకు మనపెట్టె ప్రయత్నముల నొసరించిరను అవి సత్యమునకును అహింసకును విరుద్ధములైనవిగా నుండకూడదనికూడ మనము దీక్షబూనితిమి. మొత్తముమీద కలియుగందరును గ్రామవాసులును చేసిన సేవనుబట్టి చూచినగా మనము అహింసా దీక్షను సత్యవిరతని బాగుగా నెరవేర్చితిమనియే నేను తలచుచున్నాను. కాని నేను నన్ను వంచించుకొనజాలను. మీరు గూడ ఆత్మవంచకులు కాకూడదు. మనము అహింసా సత్యములనే అనుసరించితిమి దాని నొక మతవిధిగా చేసికొని యుండలేదు. కొంతమంది కార్యసాధన కనుకూలముగా నుండుటకు మాత్రమే అహింసాదీక్షను బూనిరి. మీరు కొద్దిగా ధనకొరకు నా ప్రవేశ అహింసాదీక్షను బూని యుండినను యీ పద్ధతిని మీరనుసరించి యుండు నంతకాలము ను [illegible] దౌర్జన్యము గూర్చి యోచింపకూడదు. ఆలోచనలలోను మాటలలోను పనులలోనుగూడ దౌర్జన్యమును పూర్తిగా బహిష్కరింపవలెను. హింసను అసత్యమును గూర్చి యోచించినంత మాత్రముననే ప్రమాణమునకు భంగము కలుగును. అహమదాబాదులో కాంగ్రెసు మహాసభ జరిగినప్పుడు హకీము అజ్మలుఖాను, డా॥ అన్సారి గార్లు మున్నగు నాయకుల సమక్షమున విషయము సాకల్యముగా చర్చింపబడెను, మనము అహింసా సత్యముల ననుసరించుటకు నిశ్చయించుకొనినచో యీ నిశ్చయమును పరిత్యజించునంతవరకును దౌర్జన్యమునుగూర్చి తలపోయుటకుగూడ అనుచితమే యగునని అపుడు నిర్ధారణ చేయబడెను.

భారతీయులు అసత్యవాదులుకారు

భారతీయులు స్వరాజ్యమును [illegible] కొరకు విరుద్ధమైన [illegible] భారతీయులు అసత్యవాదులను నిందకులనను విందను మాత్రము [illegible] సహింపజాలను. [illegible] దేశీయు [illegible] మాట నిజమే [illegible] అనీ [illegible] భగవంతునియందు విశ్వాసముగలవారు హైందూ మతీలను [illegible] వారు [illegible] నుండరు. అట్టి ప్రజలు [illegible] యుండవలయునని గాని స్వరాజ్యమును బడయుట కింతమాత్రమును అర్హులు గారు [illegible] సత్యము [illegible] నమ్మకము [illegible] పూర్తిగా [illegible]. అందులకు వారికట్టి ఆక్షేపణయును లేదుగాని అహింసా సత్యములతో గూడిన మార్గమును కార్యసాధనముగా నంగీకరించినను గూడ నట్టివారను తమ [illegible] ప్రపంచమును గూడ [illegible].

దౌర్జన్యము వినాశకరము

ప్రజలు సీమగుడ్డల మొదలైనవాని పికెటింగు చేయుటలో దౌర్జన్యముల నొనరించిరని వినుటచే నాకు చాల విచారము కలిగినది. నేను దీనినిగూర్చి విచారణ చేయగలిగి యుండలేదు. ౧౯౨౧-౨౨ లో దౌర్జన్యములు జరుగుటవలన నేనప్పుడు ఉద్యమమును వెంటనే నిలిపివేసితిని. ఆరీతిగా పాప ప్రాయశ్చిత్తము గావించుటకు [illegible] మాత్రమును వీలులేదు. కాని నిప్పుడు దౌర్జన్యమును పూర్తిగా నిలిపివేయవలెను. పికెటింగు చేయుటలో దౌర్జన్యము నొనరించుటకంటె వర్తకుల సీమగుడ్డలన [illegible] దుకాణములు [illegible] మంచిది. మనము దౌర్జన్యమును సాగించుచున్నచో ఆత్మవినాశనమునకు దారిచూపినవారమే యగుదుము. మనకు స్వరాజ్యము వచ్చిన పిమ్మట నట్టి దౌర్జన్యములు జరుగుచో [illegible] ఎవరు నుండరు. అప్పుడు మనలో [illegible] మాపుకొనుటయే తటస్థించును. అందువలన భారతజాతి అంతరించుటయే ఫలితమగును. [illegible] పికెటింగు చేయుట అసంభవము [illegible] పికెటింగునే పూర్తిగా విరమించవలెను.

స్వాధీనత

నేను [illegible] లో ప్రవేశించితినని మీరు తెలుసుకొన [illegible] దౌర్జన్యము కలుగకుండ నేను చాలవా

చ్చుగానే, నేను పికెటింగు చేసియుంటిని మనము కార్యములను వర్ణించినంతమాత్రముననే మన ఉద్యమమంతయును విఫలమగునని మీ రెవ్వరును భయపడకూడదు. మీరీ విషయమున నెంత మాత్రమును చింతింపవలదు.

కాంగ్రెసువారిపై నేరారోపణలు

కాంగ్రెసువారు అక్రమముల నొనరించిరని కొందరు వ్రాసిరి. వాటినిగూర్చి నేను విచారణ చేయుచున్నాను. మనము పొరబాటులను చేసి యుండవచ్చును అది సహజమే యగును. కావున వీటినిగూర్చి కాంగ్రెసువారందరును బాగుగా నాలోచించి అక్రమము లేవైన జరిగియుండినచో వాటిని సవరించుకొన గోరెదను. మీరు దౌర్జన్యమును పూర్తిగా బహిష్కరింపవలెను. దౌర్జన్యములనగా నెట్టివో మీరు తెలుసుకొనుట అవసరమే, కనుక కావున తెలుసుకొన గోరువారు నాకడకు వచ్చినచో నేను వివరించి చెప్పెదను,

సీమగుడ్డల వర్తకుల కొక సూచన

కొన్ని నెలలపాటు సీమగుడ్డ విక్రయించుటమాని వేసి వంతమాత్రమున మీకు యేవిధమైన నష్టమేర్పడదనియును మీ బాధ్యత తీరినదనియు యెంత మాత్రమును తలపకుడు. మీరటుల తలచుట ఆత్మద్రోహమును దేశద్రోహమునుగూడ యగును. మనదేశమునందిప్పుడు కూడ కడగండ్లపాలై పరితపించుచున్నవారు కోట్లకొలదిగా నున్నారు. సీమగుడ్డలను పూర్తిగా బహిష్కరించిననే గాని వారి దుస్థితి తొలగలదు. కావున సీమగుడ్డలను యెన్నటికినికూడ విక్రయింపకూడదు. అటుల వాటిని పూర్తిగా బహిష్కరించుటయే సీమగుడ్డల వర్తకులకు ముఖ్యాదర్శమై యున్నది అందువలన వారికి ధనసష్టము కలుగుట నిశ్చయమేగాని దేశమునందలి ప్రజలు పడుచున్న అపారమగు త్యాగములతో పోల్చిచూచినచో యీ బట్టల వర్తకులు చేయు అట్టి త్యాగమెంత మాత్రమగును

మీ దీక్ష

నన్ను గౌరవించుటకు లక్షలకొలది ప్రజలు నేడిటకు వచ్చియుండిరని నేనెంతమాత్రమును గర్వపడుటలేదు. పూర్ణస్వరాజ్యమును బడయుటకు మేము దీక్షబూనితిమని ప్రపంచమునకు వెల్లడించుటకే మీరిటకు వచ్చితిరి కావున నాకును రాష్ట్రపతినిధులను జరిగిన సంభాషణల ఫలితము కొరకు మీరెంతమాత్రమును ఆ కోసన పడవకు మీపని మీరు నెరవేర్చుచుండుడు

ఫలితము భగవదధీనము

డాక్టరు అన్సారీగారు పండిత మదనమోహన మాలవ్యాగారు గాని మరే మహానాయకుడైనగాని నాబోటి వారు గాని [illegible] మనకు పూర్ణ స్వరాజ్యము నొసగజాలరు. భగవంతుడొక్కడు మనకు పూర్ణస్వరాజ్యము నొసగజాలును. దానిని బడయుటకు తగిన శక్తి సామర్థ్యములను [illegible] మీ కనుగ్రహింపవలెనని నేను నిరంతరమును పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను. మీరుగూడ నటులే ప్రార్థింపవలెను భగవంతునియందు సంపూర్ణమగు విశ్వాసముతో అహింసాసత్యముల ననుసరించువారు మీరందరును మీధర్మమును నెరవేర్చినచో స్వరాజ్యము లభించు నేగాని యెవరు యీ దినమున లేక యిప్పుడున్న [illegible] మనుష్యుడు ప్రయత్నించి [illegible] తోడ్పడును. మీరందరుగూడ దీక్షతో పనిచేయవలెను."

రంగనాథ రామాయణము

(శ్రీ శేషాద్రిరమణ కవులు శతావధానులు)

ఆంధ్రమున గల ఉత్తమ ద్విపద కావ్యములలో రంగనాథ రామాయణ మొకటి. ఆంధ్ర భాషలో నీ గ్రంథరాజమునకు అత్యున్నతమగు ప్రచారము గలదు. లోకులచే సంగీకరింపబడిన ఈ గ్రంథ నిర్దుష్టత్వమును మనోహరశైలినిగూర్చి ప్రత్యేకించి చెప్పబనిలేదు. పండిత పామరులకు సమముగా నన్వయించు రామాయణములలో నిదియే ప్రశంసాపాత్రము.

రంగనాథ రామాయణము గోన బుద్ధ నృపాలుండు తనతండ్రియగు విఠలరాజు నంకితముగ రచించి-టుల గ్రంథాదిలో నున్నది. కాండాంతములను గూడ నిట్లే కలదు. బుద్ధనృపాలుడు గ్రంథకర్త యని కంఠోక్తి నందున్నను నొకారణములను జూపక రంగనాథుని పేరు రామాయణమున కుంచుటచే రంగనాథుడు రచించెనను లోకవాదము చిరకాలము నుండి ప్రచారములో నున్నది. ప్రతి గ్రంథ ముఖపత్రములయందును నీ జీవితములందును రంగనాథునికే గ్రంథకర్తృత్వము లోపింపబడినది. పూర్వకవులలో రంగనాథు డొకడుండి వీరొకనిరి. బుద్ధభూపాలుని ప్రశంస ప్రాచీన వాఙ్మయమునందు గానరు నంతమాత్రమున రంగనాథుడు గ్రంథకర్త యనుటకు మాహృదయ మంగీకరించుటలేదు. బుద్ధభూపాలుడు రాజకవులలో జేరదగినవాడనియు గ్రంథకర్త యితడేయనియు మేము వర్ణించిన వ్యాసము రెడ్డిరాణి స్వల్పకాలములో ప్రచురణము కానున్నది. అందుచే నప్పటియాంశము విడువిడిచి పెట్టవలసి వచ్చినది.

కాకతీయ సామ్రాజ్యకాలమున బుద్ధనృపాలుడుండిన ట్లనేకశాసనాధారములు గలవు. బూదపూరు కుప్పాంబ శాసనము రాయచూరు విఠలభూవిభుని శాసనము సమన్వయించినచో నీ నిర్ణయము సరిపడును. సమిష్టిదృష్టితో జూచిన గోనవంశజులు రెడ్డివారలని యు మహబూబు మండలము రాయచూరు మండలములను వీరలు కాకతీయులకు ప్రతినిధులుగా నుండి వాఙ్మయ సేవగావించుచు గ్రంథకర్తలుగ నుండి యుంచేరెన్నిక గాంచిరనుటకు హేతువులు కలవు వీరలు రెడ్డివారు. కాచంభూడు విఠలరాజు అను నింక నిరువురు బుద్ధవిభుని కుటుంబ సంబంధులీ ఉత్తరరామాయణమును ద్విపదగ రచించిరి. ఈ కుటుంబములో వారల బిరుదములు కాకతీయ సేనానుల బిరుదముల బోలియున్నవి. ఈయుత్తమ గ్రంథమును పూర్వోత్తర కాండములతో నేకగ్రంథముగా ప్రచురించుట యత్యావశ్యకము.

తాళపత్రగ్రంథములు మహబూబు నగర మండలములోని అన్ని తావుల గలవు. రంగనాథ రామాయణమునకు ఉత్తర రామాయణ ద్విపదకు నిట్టి ప్రతులనేకములు లభింపవచ్చును. రెడ్డికోడిం గిలో శ్రీ శ్రీ శ్రీ పెద్దికొండ రంగనాథ రామాయణమునకు ప్రాచీన ప్రతులు చేరిం యుంచిరి. గద్వాల సంస్థానమునందు కూడ వీనికి సంబంధించిన ప్రాచీన ప్రతులు కలవని వినియున్నారము మాయొద్దకూడ నీ తాళ ప్రతులుగలవు. వీనినన్నిటిని సమన్వయించి ఆంధ్రపత్రిక వారి బసవపురాణము వలె రంగనాథ రామాయణమును పాఠాంతరములతో విశేష రూపములతో విపులపీఠికతో ప్రచురించుట అత్యావశ్యకమగు పని. ఇదివఱకు సంస్కరించి ప్రచురించిన వావిళ్లవారి ముద్రిత ప్రతిని నాధారముగా దీసికొని బహుగ్రంథ సహాయమును గొనవచ్చును.

రెడ్డి ప్రముఖులును ఐశ్వర్య సంపన్నులునగు శ్రీ పింగిళి వేంకటరామరెడ్డిగారు గాని పుత్రులగు జనార్దన రెడ్డిగారు గాని గ్రంథమును ప్రచురించిన యెడల ఆంధ్రవాఙ్మయమునకు రెడ్డిశాఖకు సమాగ్రమగు సేవగావించిన యట్లగును. పరిశోధక పతంగుల సహాయమున నీక్షించినచో సమగ్రముగా ప్రభవించిన బుద్ధనృపాలుడు, కాచవిభుడు విఠలనృపాలు సంపూర్ణ చరిత్రములు వారలు గావించిన ధర్మము గూడ గ్రహింపవచ్చును. కాలక్రమమున బెట్టిన ధనమంతయు గ్రంథవిక్రయ రూపమున రాబట్టుకొని వారుద్దేశించిన యేసంస్థకేని ప్రసాదింపవచ్చును. ఆంధ్ర భాషాభిమానులగు ప్రముఖులీ విషయమున శ్రీరెడ్డిగారితో నీవిషయము సంప్రదించినచో ఈమహత్తర కార్యము నిర్వహించుటలో శక్తి కొలది మేము సేవగావింప యత్నించెదము. మరుగుపడిన రెడ్డివీరుల వాఙ్మయము నుద్ధరించుటయేగాక మృతులయిన కీర్తియు నీవిధముగ నాచంద్రార్క స్థాయి గావింపవచ్చును ఇదియె ముఖ్యభాషాసేవయగును. అన్నింటికంటె ముఖ్యమగు వంశము ఇందుల కుపయోగించిన ధనము మరలన చిరకాలమున నింకొక సముద్యమమున కుపయోగింపవచ్చునని మాతలంపు.

ఇనుపనాగండ్లు

వ్యవసాయ శాఖవారి ప్రకటన

పొలము సాగుచేయుట కొరకై నాగళ్లచే దున్నుటవలన విశేషలాభమును, మేలైన గుణములును గలవు.

(౧) గట్టిగానుండు నేలను పగులగొట్టి మెత్తగా చేయవలసి యుండును ఎందులకనగా విత్తుపట్టి బీజములు మొలకలెత్తి భూమినుండి సులభముగా వెలువడ గలందులకును మొలకల వేళ్లు బాగుగా నేలలో పారి వ్యాపింప గలందులకును.

(౨) భూమిని పగలగొట్టి మెత్తగా చేయుబడుటచేత, అందుగాలి ఎండ వేడిమి బాగుగా పారి భూమియొక్క బలమును అధికముగా చేయును.

(౩) భూమిపై నుండుగడ్డి పెరికి భూమియందు కప్పబడి కుళ్లిన పిదప ఎరువుగా నుపయోగింపబడుచున్నది.

ఈ దేశమందు పురాతన మైన ఇనుపకర్రులుగల కర్రనాగలి భూమిని దున్నుట కుపయోగింపబడు చున్నది. ఇతర దేశములందు నూతనముగా కనిపెట్టబడిన ఇనుపనాగళ్లు వాడబడుచున్నవి ఇనుపనాగళ్లు కర్రనాగళ్లకంటె చాల ఉత్తమమైనవి ఇదియే అనుభవము వల్లకనిపెట్టబడినది ఎంగ్లకనగా కర్రనాగళ్లకంటె ఇనుపనాగళ్లు పలువిధముల శీఘ్రముగా భూమిని సాగుచేయ గలవు,

దృష్టాంతముగా-(౧) కర్రనాగళ్లు భూమిని చాల లోతువరకు పొడుచుకొని పోగలవు. పేడు పకుపై పైన పొడుచుకొని పోవును. ప్రతిరెండు చాళ్లనడుమ పెకలించ నటువంటి నేల వదలిపెట్టు చుండును. ఇరుప్రక్కలనుండియు అనేక పర్యాయములు దున్నననే సాగుబాగుగా కానేరదు కాబట్టియే ప్రతివిత్తనము మొలకెత్త నేరదు. ప్రతి మొలకయొక్క వేళ్లు నలుదిక్కుల వ్యాపింపనేరవు ఇందులకు వ్యతిరేకముగా ఇనుపనాగలి చాలాలోతువరకు పొడుచుకొని పోవును. దీని కర్రు వెడల్పుగా నుండుటంబట్టి భూమి పూర్తిగా పెకలింపబడును కనుకనే భూమిబాగుగా త్రవ్వబడుచున్నది.

(౨) కర్రనాగలి ఈ విధముగా భూమిని పెకలించి పగులగొట్టును గదా లేవగొట్టబడిన పెళ్లలు పగిలి ఆయా ప్రదేశములందే పడుచుండును. పెళ్లలు పగుల నేరవు ఇందుకు వ్యతిరేకముగా ఇనుపనాగలియందు పెకలించబడిన మట్టిని త్రిప్పివేయుటకును మెత్తగా చేయుటకును ప్రత్యేక భాగమమర్చబడి యున్నది. దీనిచేత మట్టి దాని నంటియుండియే త్రిప్పబడుచున్నది నస్సారమైనట్టి క్రిందిభాగపు మట్టిపై భాగమునకుగొనిరాబడుటచే చాలుఎండ వేడిమి పారి వంతమగును సారవంతమగు పైభాగపు మన్నుక్రింది భాగమునపడుటచే చెట్లవేళ్లు దీనినుండి విశేష ఆహారమును గ్రహించగలవు.

(౩) భూమిలోలోతుగా వేళ్లుపారు నట్టిగడ్డిచెమ్మమొలకునవి కర్రనాగళ్లచే పెరకబడజాలవు అయితే మొదటినుంచి కర్రలుగల [illegible] [illegible]ములు పడునటులందు న మొరలపెరకబడిన అలముపోలు కొనగలదు దీనికి వ్యతిరేకముగా ఇనుపనాగలి మట్టి త్రిప్పివేయును గనుక గడ్డిమొదలగునవి అధోభాగమందు చేర్చబడి,భూమిచెమ్మచే కుళ్లి అందునమిశ్రమగుచున్నది. కనుక అణప్పబడినట్టి అలములకు ఎరువుగాకూడ ఉపయోగపడు చున్నది. ఇనుపనాగళ్లను వాడుటచే ఆర్థికలాభముకూడ గలదు. వీనికర్రు వెడల్పుగా నుండుటచే చాలుకూడ వెడల్పుగానుండును. అందుచే సాగుకర్రనాగలికంటె తొందరగాను సులభముగాను సమకూర్పవచ్చును. అనగా ఒకదినమందు కర్రనాగలిదున్న పొలము కంటె అధికపరిమాణముగల పొలమును దున్నగలదు ప్రపంచమందనేక రకములనాగళ్లు కనిపెట్టబడినవి అట్టి వీటియందు కొన్ని చాలపెద్దవియు బరువైనవియు గుంపులుగా [illegible] పనిచేయనేరవు కాని చిన్నవైనట్టియు, తేలికయినట్టియు ఈదిగువ నుదహరింపబడిన కొన్నినాగళ్లు ప్రస్తుత పరిస్థితులంబట్టి తెలంగాణా రైతులకొరకు బహుప్రశస్తమైనవని వ్యవసాయశాఖవారు కనిపెట్టియున్నారు. ఇవిసాధారణమైన ఒకజతఎద్లచే పనిచేయవచ్చును కొలదిధరలకే దొరకగలవు.

౧ మెస్టన్‌నాగలి. దీనిగరిష్ఠ [illegible] [illegible]ము మంచి విశేషమును ధనిధరనుపలో [illegible]

౨ [illegible]నాగలి ఇదికూడ పై నాగలివలెనేయుండును. దీని వెలకూడ పైనాగలి యంతయే.

౩ [illegible]నాగలి. [illegible]నాగలి పై రెంటికన్న పెద్దది వాటికంటె లోతుదున్నును మట్టిని పై వాటికంటె ఎక్కుడుగా త్రిప్పివేయగలదు ఇది [illegible] కొరకు ప్రాముఖ్యమైనది. [illegible] సుమారు రూ॥ ౨

ఇనుపనాగళ్లు కొనునప్పుడు వాటితో గూడ ప్రత్యేక కర్రులుకూడ తెప్పించవలసి యుండును. ఎందులకనగా ఒకటిరెండు [illegible] నట్లయిన వేరొకకొత్తకర్రు తగిలించ వలసియుండును.

పొలము దున్నునప్పుడు ప్రథమమున మధ్యభాగమందు మొదలుపెట్టి ఇరుపార్శ్వముల [illegible] దున్నవలయును కర్రనాగలిచే దున్నబడు భూమివలె ఇవి దున్నుటంబట్టి పొలము మధ్యభాగములందు గుంటలు గోతులేర్పడ నేరవు నీరుకూడ నిలువనేరదు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

చందాల మూలధనము రు ౩,౩౬,౨౮,౨౦౦

చెల్లింపబడిన మూలధనము రు ౧,౬౮,౧౩,౨౦౦

రిజర్వుడ్ అండు కాంటిన్జెన్సి ఫండు రు ౬౬,౨౦,౦౦౦

హెడ్ ఆఫీసు: బొంబాయి. ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు.— హైదాబాదు, సికింద్రాబాదు

కరెంటు డిపాజిట్స్:— లెక్కలు కల్దారు, హాలీసిక్కాల రూపాయలలోను యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్స్:— లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ సిక్కాముల యందును ఉంచుకొనును. వడ్డీ నూటికి సంవత్సరమునకు 3½ రూపాయములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు ... నూటికి ౪ రూ వడ్డీ. ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ్ అండు షార్టు డిపాజిట్స్ —

నిలువ పెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాల ... నిలువ ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు ... వ్రాసి తెలుసుకొనవచ్చును

... క్యాష్ క్రెడిట్లు: తగిన జమానతు మీద అందరికి తగినవడ్డీ ప్రకారమివ్వబడును ... డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్సు ... బడును ... లేక ... బరువు కలవి ... గలవి అమ్మబడును

... కట్టడి ముద్రవేసి పంపిన పైకమును జమానతులను జాగ్రత్తగా ఉంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ... బ్యాంకు వ్యవహారము జరుపబడును.

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందును ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల ... ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింపబడును.

రోగ వివరములు వ్రాసి పంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదశాస్త్ర ... గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత ... అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

౧౨౨ మార్కెటురోడు, హైదరాబాదు (దక్కన్.)

దక్కన్ హెరాయిల్ (రిజిస్టరు)

ఇది దేశీయపరిశ్రమలలో ప్రథమ ... తలనూనె, దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టర్లు వైద్యులును ... దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికేట్లనొసంగియున్నారు. బెంగుళూరు ప్రదర్శనమున ... బహుమానములుగ ... ఈ నూనె ... దినదినాభివృద్ధిగాంచి ... దీనిని చేయుటకు ప్రయత్నించిరి ఇంకను చేయుచున్నారు కనుక మా నూనెను కొనునప్పుడు నకిలీ నూనెలనుంచి జాగ్రత్తపడుటకు ,,దక్కన్ హెరాయిల్ .. పేరును, ... స్త్రీ ... చిత్రమును గల ట్రేడ్ మార్కును, పరిశీలించవలయును ... సీసా ప్రకారం ఖర్చులుగాక ... లభించును

మేనేజరు దక్కన్ హెరాయిల్ కంపెనీ

పురానా హవేలీ వెనక హైదరాబాదు.

మా వద్ద ... క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్గీకర్ గౌలీగూడెం పుత్లిబావి హైదరాబాదు

కృష్ణార్జున సంవాదము లేక గయోపాఖ్యానము

పారిజాతకవియు తిమ్మరుసు అల్లుడును

౪ వందల సంవత్సరముల క్రిందటి కవియునగు నాదెండ్ల గోప ప్రధానిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు— (౮౦) వెల. ౦-౨-౦

శ్రీ శేషాద్రిరమణ కవులచే పీఠిక వ్రాయబడినది

దొరకుస్థలము— గోలకొండ ముద్రాలయము తూర్పుబజారు దక్షిణ హైదరాబాదు.

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక

౨ సంఘోద్ధరణము

౩ పంచముల చరిత్ర

౪ భారతీయ స్త్రీ ధర్మములు

ఈనాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జీడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు ఉచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు

... ఖర్చులు ...

గోలకొండ బుక్ డిపో

... (... దక్కన్)

రాత్రింబగలు ...

కరీం ...

... హైదరాబాదు

మేలైన ఎలక్ట్రిక్ సామానులు సరసమైన ధరలకు దొరుకు స్థలము.—

ఎం. సత్తెయ్య జనరల్ మర్చంట్

తూర్పుబజారు అంగ్రేజి పోలీసుస్టేషనువద్ద

హైదరాబాదు (దక్కన్)

వ... ందరిచే

విక్రయించబడుచున్నది

ఆతంకనిగ్రహ మాత్రలు

ప్రపంచమందు ... ప్రసిద్ధిబడసినది. మెదడులంపట, మలబద్ధకము, మానసిక, శారీరకబలహీనత మొదలగునవి దీరిచే ... లగును.

32 మాత్రలుగల బుడ్డి 1-కి ధర రు. 1-0-0

పూర్తివివరములు గల మా క్యాటలాగు నకై వ్రాయుడు.

ఇనాం! కామశాస్త్రము. ఇనాం!!

ఆతంక నిగ్రహ ఫార్మసి

23, బ్రాడ్వే మద్రాసు.

ఆంధ్ర బుక్ డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా రూ ౨౨-౦-౦

,, అర్ధ సం॥ చందా ౧౧-౪-౦ ...చందా రూ ౨-౮-౦

ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా రూ ౪-౧-౦

భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా ౪-౮-౦

హిందూ ... రూ ౪-౦-౦

... రూ ౧-౦-౦

ఆత్మకథ మహాత్మా గాంధిగారి జీవితము ౧-౦-౦

నిష్కామయోగి భగవద్గీత మహాత్మా గాంధిగారికృతము ౦-...

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను వి. పి. గా తెప్పించుకొనువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరుద్వార పంపించవలయును పుస్తకముల కొరకు వ్రాయునపుడు జవాబు కార్డు వ్రాయనిచో జవాబు వ్రాయబడదు.

నా. గౌరీశంకరవర్మ అండుకో

... హైదరాబాదు దక్కన్

REG No N 45 REG. No. M 218

గోలకొండపత్రిక
త్రూపు బజారు హైద్రాబాదు దక్కను.

సంవత్సరము చందా

	రు. ౭—౦ ౦
అర్ధ ,,	౩—౧౨—౦
విడి పత్రిక	౦—౧—౬

Printed and published by G. Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad, Editor K. Balakrishna Reddy